నిర్మాతను గొరికిన డైరెక్టర్ 'మొలతాడు'

సూపర్ కామెడీ డైరెక్టర్ "మొలతాడు" అసలు పేరు మొలతాడు రాఘవరావు. అతను రైటర్‌గా మొలతాడు పేరులో పాపులర్ కావడంలో డైరెక్టర్ అయ్యాక కూడా అదే పేరుతో చలామణీ అయ్యాడు.

డైరెక్టర్ మొలతాడు ఈ మధ్య మరీ పిచ్చెక్కిపోతున్నాడు. కారణం సుమారు సంవత్సరం నుంచి డైరెక్టు చేయడాన్కి సినిమాలు లేక.

అప్పటికే పాపం అప్పుడప్పుడు ఎక్కడ తెలుగు ప్రేక్షకులూ, నిర్మాతలూ తనని మర్చిపోతారోనని భయంలో ప్రస్తుతానికి కన్నడంలో బిజీగా ఉండటం మూలాన తెలుగు సినిమాలు కొన్నివాయిదా వేస్తున్నట్టు తెలుగు పత్రికల్లో సినిమా పేజీల్లో ప్రకటనలు గుప్పిస్తాడు. ఈ విధంగా సంవత్సరం పైనుంచి లాక్కొస్తున్నాడు. ఇలాంటి వాటకాలలో ఎన్నాళ్లని కాలం వెళ్ళబుచ్చగలడు.

ఓ పక్క తాను గతంలో మంచి పొజిషన్‌లో వుండగా సంపాదించిన డబ్బుకాస్తా తను ఉంచుకున్న మంగతాయారు లాగేసింది.

తాను పొజిషన్లో ఉండగా పెళ్లాం పిల్లల్ని సరిగ్గా చూడక ఉంచుకున్న దానికి అంతా దొబ్బపెట్టటం తోటి ఇప్పుడు తన పరిస్థితి తిరగబడింది. ఉంచుకున్నది తన వద్ద డబ్బు పూర్తిగా అయిపోవడంతో బయటకు గెంటేసింది. అలాగని ఇంటికొస్తే అలనాడు వాళ్లని సరిగ్గా చూళ్లేదన్న సాకుతో వాళ్ళు గెంటేశారు.

దాంతో తాను ఇరవై ఏళ్ల క్రితం మద్రాసు పరిశ్రమలో కొచ్చిన కొత్తలో దిగిన బ్యాచ్‌లర్స్ లాడ్జిలోనే విధి వక్రించి తిరిగి తన మకాం పెట్టాడు. రాత్రి నుంచి తలబద్దలు కొట్టుకోగా ఒక ఆలోచన తట్టింది "మొలతాడుకు". ప్రస్తుతానికి పరిశ్రమలో ఉన్న పెద్ద నిర్మాతలందరికీ తెలుసు తనలో పరుకైపోయిందని పూర్తిగా వట్టిపోయిన గొడ్డని. కాబట్టి వాళ్లెవరూ తన దగ్గరకు రారు సినిమాలు తీయమని. ఇంక కొత్త వాళ్ళనెవ్వరైనా గాలం వేసిపట్టాలి. అది కూడా ఒకడి వల్ల కాదు ఓ నలుగురైదుగురు కలిస్తే ఏదైనా లోబడ్జెట్ సినిమా తీయగల్గుతారు ఓ పాతిక లక్షల్లో.

కనక ఆలోచన వచ్చిన వెంటనే ఆచరణలో పెట్టడానికి అన్నట్లుగా పబ్లిసిటీ ఇన్‌ఛార్జ్ తోకా అప్పారావుకు కబురంపాడు.

వాడు తల్చుకుంటే ఫీల్డులో చాలా బిజీగా వున్న నటీనటులు, డైరెక్టర్లను సైతం ఇక వాళ్ల పని అయిపోయినట్లే. ఖాళీగా గోళ్ళు గిల్లుకుంటూ కూర్చుంటున్నారని పత్రికల్లో పబ్లిసిటీ ఇచ్చేయగలడు. అలాగే నిజంగా పనీపాటా లేకుండా ఆ పిక్చర్ ఓపెనింగ్‌లో క్లాప్‌కొట్టేవాళ్లనూ, ఈ పిక్చర్ శతదినోత్సవం కార్యక్రమాల్లో దూరేవాళ్లనూ ఇలా ఖాళీగా ఎరువు కారుల్లో రోడ్లమ్మట తిరిగే వాళ్లని కూడా ఇండస్ట్రీలో చాలా బిజీగా ఉన్నట్లు పబ్లిసిటీ ఇచ్చేయగలడు.

కిందే తడవు బేవార్సుగా మందుకొట్టేయడంతో పీక్కుపోయిన బుగ్గల్తో ఉబ్బిపోయిన వళ్ళూ అదీ వాడి వాలకం. కోకా అప్పారావు గదిలోకి రావడం తడవు అయ్యప్ప బట్టల్లోవున్న డైరెక్టరు "మొలతాడు" రెండు చేతుల్తో పట్టుకున్నాడు.

వెంటనే కోకా అప్పారావు మొహం పక్కకి తిప్పుకున్నాడు. వాడి నోట్లోంచి వచ్చే మందు వాసన భరించలేక, మొలతాడుని వదుల్చుకుని కుర్చీలో కూర్చుంటూ. ఏంటి గురూగారూ అవతారం చూస్తే దీక్షలో ఉన్నట్లున్నారు నోరు చూస్తే మెకడోలు వాసన వేస్తోంది. పాపం కదూ అందుకే మీ పని ఇలాగైంది అనంటే.

మొలతాడు ఏంటోనయ్యా దీక్షపడితే ఏమైనా దశ తిరుగుతుందని ఆశ. కానీ సాయంత్రం అయ్యేసరికి గొంతులో "డ్రాప్" పడకపోతే ప్రాణం విలవదు ఏంచేయనూ

పిటింగ్ మాస్టర్స్

పరేపరే వచ్చిన పనేంటో పెలవివ్వండన్నాడు తోకా అప్పారావు.

అందకే "తోకా అప్పారావు" అవసరం ఇప్పుడు మొలతాడు రాఘవరావుకు ఎంతైనా ఉంది.

మళ్లీ కాదీ పంచీ పైజామా లాల్చీ ఎక్కబొడిచిన తలవెంట్రుకలో ఎక్కడపడితే అక్కడ దొరి

ఆ ఏముందయ్యా ఈ మధ్యన బొత్తిగా ఖాళీ అయిపోయాను బుకింగ్ ల్లేవు, ఏదోమార్గం నువ్వే చూడాలి అన్నాడు బేలగా.

దానికి "తోకా అప్పారావు"

చూడండి గురూగారూ సినిమా టెన్షన్ వాలావరకూ మారిపోయింది. ఇదివరకట్లా కొండపీటి వాంతాడంత డైలాగుల్తో వీధి నాటకాల్లా తీసి మట్టేయటం కాదు సినిమా అంటే. అందు

కథ, కార్టూన్లు: కణ్ణీ సుబ్రహ్మణ్యం

లోమా మీకు సినిమా డైరెక్షన్ కంటే సోషల్ వర్క్ ఎక్కువ— ఓ పక్క షూటింగ్ జరుగుతూంటే ఊర్లో ఎవడో పోయాడనేపర్కి దాన్ని మధ్యలో వదిలేసి ఆ పోయినోడి పెళ్లాం పిల్లలకూ మీకూ ఏ సంబంధం లేకపోయినా గంటకోసారి పరామర్శించడాన్కి వెళ్ళిపోతారు. ఈ బాపతు పన్లు చేస్తూంటే ఇక చేసే పనిమీద కాన్‌సంట్రేషన్ ఎలాగొస్తుంది.

ఓ పని చేద్దాం తెలుగు సినిమా ఫీల్డు ఎలాగూ చాలావరకూ హైదరాబాదు వెళ్ళిపోయింది కాబట్టి మీరు కూడా మకాం హైదరాబాదు పెట్టండి, అక్కడెవర్నైనా ఓ నలుగురు కొత్తవాళ్లని పట్టి సినిమా మొదలడదాం అని సలహా ఇచ్చాడు.

ఓ శుభ ముహూర్తాన డైరెక్టర్ మొలతాడు హైదరాబాద్‌లో దిగాడు. మొత్తం ఫీల్డంతా జూబిలీహిల్స్‌లో వుంటే తను మాత్రం చిక్కడపల్లి త్యాగరాయగానసభ పక్క వీధిలో మకాం పెట్టాడు.

ఎలాగైతేనే ఓ నాటకాల పిచ్చోణ్ణి పట్టుకువి వాడి ఇల్లాగట్రా తాకట్టు పెట్టించి ఓ పెనింగ్ అన్నపూర్ణ స్టూడియోలో చేయించి "సినిమాకి" "వీరచండాలం" సోషియో మైథాలజీ అని నామకరణం చేయించి అన్ని పత్రికల్లో వచ్చేలా పబ్లిసిటీ ఇప్పించాడు. ఆ తరువాత మిగతా పిక్చర్ షూటింగ్ రాజమండ్రి దగ్గర పల్లెటూళ్లో అని చెప్పారు.

ఈ "నా...పి" గాడు (నాటకాల పిచ్చోడు) ఇల్లా గట్రా తాకట్టు పెట్టగా వచ్చిన నాలు లక్షల్లో కొంత కెమేరా మాన్‌కు ఎడ్వాన్స్ కొంత ఔట్ డోర్ యూనిట్ ఎడ్వాన్స్ ఇవ్వగా మిగిలిన డబ్బు ఓ పెనింగ్ రోజు ఫంక్షన్‌కే సరిపోయింది.

దాంతో ఆ కొత్త నిర్మాత నెత్తి లబోదిబోమని కొట్టుకొని మొలతాడులో ఏంటి సార్ మొత్తం డబ్బంతా ఇప్పుడే అయిపోయింది. ఇంకా హీరో హీరోయిన్స్‌ని కూడా బుక్ చేయలేదు ఎలాగా అనంటే హీరోని బుక్ చేసేదేంటయ్యా బొంగు ఎవడు మరో నాల్గు లక్షలు పెట్టుబడి పెడితే ఆడే హీరో అన్నాడు మొలతాడు.

మరి ఆడికి ఏక్టన్ సరిగా రాపోతేనో అనంటే, నీ మొహంలా వుంది మొత్తం కథంతా హీరోయిన్ చుట్టూ తిరుగుద్దయ్యా' "ఈడు మధ్యలో అప్పుడప్పుడూ ఉప్మాలో 'పుచ్చు జీడిపప్పు'లా ఓసారి కనబడిపోతూంటాడంతే!"

సరే అయిడియా బానే ఉందిగానీ మరి హీరోయిన్‌గా ఎవరు దొరుకుతారు సార్ డబ్బులు లేకపోతే అని నా.పి.గాడు అడిగాడు.

ఆ నీవు హీరోగాడిచ్చిన నాలుగు లక్షల్లో లక్ష



రూపాయలు ఎడ్వాన్సిచ్చి "మీనా"ని బుక్ చేద్దాం. మీనాతో షూటింగ్ మొదలెట్టగానే ఆటోమేటిగ్గా బయ్యర్స్ వచ్చి మిగతాది ఇవ్వగానే సినిమాని పూర్తి చేసేద్దాం అన్నాడు.

అందులోనూ మనకు బెనిఫిట్ ఎక్కడంటే, ఈ హైదరాబాద్‌లో షూటింగంటే జూనియర్ ఆర్టిస్టులు ఖర్చు సుమారుగా రెండు లక్షలు రూపాయలుంటుంది. అదే ఆ పల్లెటూర్లో షూటింగంటే జూనియర్ ఆర్టిస్టులు ఫ్రీగా వేషాలకోసం చంకలెగరేసుకుంటూ వస్తారు. దాంతో ఆ రెండు లక్షలూ ఆదా అయినట్లే అన్నాడు "మొలతాడు".

ఎలాగైతేనే వీళ్లు అనుకున్న పద్ధతిలోనే షూటింగ్ ప్రారంభించారు రాజమండ్రి దగ్గర పల్లెటూళ్లో.

ఆ ఊర్లోనే ప్రెసిడెంట్ గారి తాలూకు బంగ్లా వీళ్లు ఉండటాన్కి అనువుగా ఉండటంతో మొత్తం యూనిట్ అంతా అందులో దిగిపోయారు. ఆ ఊర్లోని కిరాణా కొట్టువాడికి ముందుగా మూడు వేలు ఎడ్వాన్స్ ఇచ్చి సరుకులు తెప్పించి కూడ వచ్చిన యూనిట్ వంటవాళ్ళతో భోజనాలూ అవీ గ్రాండ్‌గా అరేంజ్ చేసారు ఓ రెండ్రోజులు పాటు.

ఆ కిరాణా కొట్టువాడితో కూడా ఓ చిన్న



వేషం "ఆ సినిమాలో" వేయిస్తానన్నటంలో ఆ వెర్రివెధవ వీళ్లకు సుమారుగా ఓ అరవైవేల రూపాయల వరకూ అరువు ఇచ్చేశాడు. దాంతో ఆ యూనిట్‌కి వెంరోజులూ తిండికి లోటు లేకుండా గడిచింది. మధ్యలో మొదట పెట్టుబడి పెట్టిన నిర్మాత ఎలాగూ తనకిక్కడ పనిలేదని "హైడ్రోసిల్ ఆపరేషన్" చేయించుకోటాన్కి హైదరాబాద్ వెళ్తే "పెట్టుబడి పెట్టి "హీరో" వేషం వేయటానికొచ్చిన రెండో నా.పి.గాడు (నాటకాల పిచ్చోడు) "వీళ్ల నిరోచనాలతో" మంచం పట్టాడు షూటింగ్‌లో అడ్డమైనవీ తినేసి. మొలతాడు సినిమా ఎలాగూ "సోషియో మైథాలజీ" సబ్జెక్ట్ కాబట్టి మధ్యలో ఆ ఊర్లో ఎవడు వందరూపాయలు చేతిలో పెడితే ఆడికి నెత్తిమీద కిరీటం పెట్టి ఏదో ఒక పురాణ పురుషుడి వేషం వేయించేశారు. అలా ఆ సినిమా కాస్తా సోషియో పైథాలజీగా మారింది.

ఓ రోజు ప్రివ్యూ థియేటర్లో సినిమా చూసిన బయ్యర్స్ "మొలతాడు"తో ఏం సినిమావయ్యా ఇది సాంఘీకమో పురాణమో అర్థం గావట్లేదు దీన్ని ఎవరు చూస్తారు అని అడిగితే.

అక్కడే వున్న పబ్లిసిటీ ఇన్‌ఛార్జ్ తోకా అప్పారావు ఆ సంగతి నాకొదిలేయండి సినిమాలో 'దేవత' కనబడగానే ఒక్కసారిగా కుర్చీలోంచి బిగ్గరగ అరుస్తూ లేచి పూనకం పూనడానికి వీలుగా, ప్రతి సీనుకూ ఓ ఆడమనిషిని మన పిక్చర్ రీలీజైన ప్రతి సెంటర్‌లోనూ నేను ఏర్పాటుచేస్తాగా అనగానే, ఐడియా బానేవుంది అంటూ బయ్యర్స్ "మొలతాడు" సినిమాని కొనేశారు.

అయితే వీరచండాలం సినిమా రిలీజైన మొదటిరోజు పెద్దగా ఓ పెనింగ్స్ లేవుగానీ ఆ సినిమా ఆడిన ప్రతి థియేటర్‌లోనూ "కోకా అప్పారావు" ఏర్పాటుచేసిన ఆడది వీరలెవెల్లో జుట్టు విరబోసుకుని పూనకం పూనేయటంలో రెండో రోజునుంచి కలెక్షన్లు పికప్పయ్యాయి ఓ వారం రోజులు పాటు. కానీ దురదృష్టవశాత్తూ బెజవాడలో తోకా అప్పారావు ఏర్పాటుచేసిన "పూనకం లాబుసు" ఆడదానికి అలవాటుగా డైరెక్టర్ మొలతాడు డబ్బులు ఎగ్గొట్టడంతో, ఓ రోజు మేట్నీ టైంలో థియేటర్ బయట అది కాస్తా పెద్ద గొడవజేసి గుట్టు బయట పెట్టేసింది. ఆ విషయం విజయవాడలోని అన్ని న్యూస్ పేపర్స్‌లోనూ పబ్లిష్ అవడంతో ఈ బోగస్ పూనకాల సంగతి ప్రజలకి తెలిసి వీరచండాలం సినిమా రిలీజైన రెండోవారానికే డబ్బాలు తిరిగొచ్చేశాయి.